క్లుప్తంగా

వజ్రకరూరుకు చేరుకున్న పాదయాత్ర



పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

వజ్రకరూరు: రానున్న ఎన్నికల్లో మరోమారు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్ జగన్ అభిమాన సంఘం గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ప్రజలను కోరారు. శ్రీనివాస్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఆదివారం రాత్రి వజ్రకరూరు మండలం తట్రకల్లు గ్రామానికి చేరుకుంది. సోమవారం తట్రకల్లు నుంచి పాదయాత్ర ప్రారంభమై గంజికుంట, వజ్రకరూరు, కమలపాడు, గూళ్యపాళ్యం గ్రామాల మీదుగా కొనకొండ్లకు చేరుకుంది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి రంగ నాథ్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉస్మాన్, నల్లబోతుల కిరణ్, రఘుపతి, బెస్త ఆది ఉన్నారు.

పశుసంపదపై అవగాహన

కుందుర్పి: పశుసంపదపై రైతులకు అవగాహన కల్పించాలని ఎంపీ తలారి రంగయ్య, పశుసంవర్ధకశాఖ జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుధాకర్ సూచించారు. సోమవారం నిజవల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన జాతీయ పశు కృత్రిమ గర్భాధారణ, లేగదూడల ప్రదర్శనను వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం పశుసంపద పెంచేందుకు ప్రభుత్వం రాయితీలు ఇస్తోందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ నాగలింగేశ్వర్‌రెడ్డి, పశువైద్యాధికారులు వినోద్, ప్రసాద్, రమేష్, సుమంత్, ఎల్ఎస్‌ఏ మల్లికార్జున, వీఏ హులిరాజు సిబ్బంది నవీన్, గురుస్వామి, ఓబయ్య, రమేష్, వీరమల్లప్ప పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని గెలిపించండి

కూడేరు: రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని ఆ పార్టీ బోయ సామాజిక వర్గ నేతలు బోయ వీధుల్లో ఇంటింటా ప్రచారం చేశారు. సంక్షేమం పేరిట లబ్ధిని చేకూర్చిన వైఎస్సార్ సీపీకి మళ్లీ అధికారాన్ని ఇవ్వాలని కోరారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు అమలవుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ బోయ నేతలు కూడేరు సింగిల్ విండో డైరెక్టర్ సత్యనారాయణ, శివరావు, ఉదిరిపికొండ నరేష్, చితంబరం, రామాంజనేయులు, ఆదినారాయణ, వెంకటేశులు, కేశన్న, అక్కులన్న, ఎర్రిస్వామి, పవన్ కుమార్, జల్లిపల్లి నరేష్ పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

శెట్టూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోవు ఎన్నికల్లో మళ్లీ సీఎం చేసుకుందామని మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, మాజీ సర్పంచ్ బొమ్మజ్జి రమేష్ అన్నారు. సోమవారం చింతర్లపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పోస్ట్ రామకృష్ణ, హరినాథ రెడ్డి, బాబురావు, గౌరయ్య, వన్నూరప్ప, బాబు, గోవిందు, అంజి, మాలింగ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌ను పరిశుభ్రంగా ఉంచండి



వసతి గృహాన్ని తనిఖీ చేస్తున్న డీటీడబ్ల్యూఓ

కళ్యాణదుర్గం: ఎస్టీ గురుకుల వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని డీటీడబ్ల్యూఓ రామాంజనేయులు సూచించారు. సోమవారం స్థానిక మారెంపల్లి కాలనీలో ఉన్న వసతిగృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. వసతి గృహంలో మరుగుదొడ్లు, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సక్రమంగా భోజనం అందించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పలువురికి మెమోలు జారీ చేశారు. వార్డెన్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అన్వారుల్ ఉలుమ్ మదరసా వార్షికోత్సవం



వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ముఫ్తి తోఖీర్‌సాబ్

రాయదుర్గంటౌన్: పట్టణంలోని బళ్లారి రోడ్డులోని జామియా అన్వారుల్ ఉలుమ్ మదరసా 22వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మదరసాలో 80 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా, నలుగురికి ఖురాన్ హాఫీజ్ సర్టిఫికెట్లు అందించారు. ముఫ్తీ తోఖీర్‌సాబ్(చిక్క మంగళూరు) మాట్లాడుతూ సర్వ మానవాళికి రుజుమార్గం దివ్య ఖురాన్ అన్నారు. మంచిచెడుల మధ్య అయోమయ స్థితిలో సతమతమయ్యే మానవులకు రుజుమార్గాన్ని చూపించి, గమ్యస్థానాలకు చేర్చే మార్గదర్శి ఖురాన్ పఠనం అన్నారు. కార్యక్రమంలో మదరసా ప్రిన్సిపాల్ ముఫ్తీ నూర్ మహమ్మద్, ప్రభుత్వ ఖాజీ సైపుల్లా, ముఫ్తీ ముదస్సిర్, కమిటీ సభ్యులు అబ్దుల్ ఖయ్యూం, జక్రియాసాబ్, జిలాన్, బషీర్ అహ్మద్, నూరి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లే పోలింగ్ కేంద్రం

- ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించిన ఎన్నికల కమిషన్
- 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు సదవకాశం
- తప్పనున్న పోలింగ్ కేంద్రాలకు వెళ్లాల్సిన ప్రయాసలు



ఇంటివద్ద నుంచి ఓటు వేసే కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న ఆర్‌ఓ కరుణకుమారి

రాయదుర్గం: సాధారణంగా ఒక వ్యక్తిని నాయకుడిగా ఎన్నుకోవడానికి ఎన్నికలు నిర్వహిస్తారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓట్లు వేసి ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటాం. ఎన్నికలు వచ్చాయంటే వృద్ధులు, దివ్యాంగులు అష్టకష్టాలు పడి పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓట్ల హక్కు వినియోగించుకోవాల్సి వచ్చేది. అయితే త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని స్థితిలో ఉండే 80 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 60 శాతానికి పైగా వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఇంటివద్దే ఓటు హక్కు కల్పించే బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టింది. అలాంటివారిని గుర్తించే ప్రక్రియ ఇప్పటికే పూర్తి చేసింది. ఇంటివద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం వస్తే.. అర్హులైన ఓటర్లకు ప్రయాస తప్పుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో దివ్యాంగులు 10978 మంది, 80 ఏళ్లకు పైబడి నడవలేని స్థితిలో ఉండే వృద్ధులు 7,844 మంది ఉన్నట్లు గుర్తించారు. జాబితా తయారుచేసి ఉన్నతాధికారులకు అందజేశారు. వీరిలో ఎంత మంది అర్హులు ఉన్నారనే విషయంపై మరోసారి సమగ్ర పరిశీలన చేసేలా ఎన్నికల కమిషన్ పటిష్ట చర్యలు చేపట్టింది. స్వల్ప మార్పులు, లేదా ఇదివరకే అందించిన జాబితాకే ఆమోదం లభించే అవకాశం ఉండొచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

పోలింగ్‌కు ముందే ఓటుహక్కు..

పోలింగ్‌కు ముందే వృద్ధులు, వికలాంగులు ఇంటి వద్దే ఓటుహక్కు సద్వినియోగం చేసుకునే వెసులుబాటును కేంద్ర ఎన్నికల సంఘం అమల్లోకి తీసుకొచ్చింది. ఆయా నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్యను బట్టి రెండు లేదా మూడు రోజుల పాటు పోలింగ్ ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ తేదీల్లో ఒక్కో అభ్యర్థికి రెండుసార్లు అవకాశం ఇవ్వనున్నారు. ఒకసారి ఓటు వేసేందుకు వీలు లేని వారికి మరో అవకాశం ఇస్తారు. రెండు సార్లు కూడా ఓటు హక్కు వినియోగించుకోకపోతే ఆ ఓట్లు కోల్పోయినట్టే. సాధారణ పోలింగ్ లోనూ ఓటుహక్కు వినియోగానికి అవకాశం ఉండదు. దీని కోసం 12 డీ ఫారం ద్వారా అర్హులైన ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు.

ఓటు వేసేందుకు ప్రత్యేక బృందాలు : ఓటరు వద్దకు వెళ్లి ఓటు వేయించేందుకు ప్రతి నియోజవర్గానికీ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో బృందంలో ముగ్గురు అధికారులు, వీడియో గ్రాఫర్, మైక్రో అబ్జర్వర్, పోలీస్ సిబ్బంది ఉంటారు. వీరు ఎన్నికల సంఘం కేటాయించిన తేదీల్లో ఆయా సెక్టార్ల పరిధిలోని ఓటర్ల ఇంటి వద్దకెళ్లి నిబంధనల మేరకు ఓటు వేయిస్తారు.

మూడు నియోజకవర్గాల్లో 18,822 మందిని గుర్తించిన అధికారులు

80 ఏళ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగుల వివరాలు

నియోజకవర్గం	దివ్యాంగులు	వృద్ధులు
రాయదుర్గం	3,400	4,300
కళ్యాణదుర్గం	1,800	3,300
ఉరవకొండ	2,644	3,378

ఇంటివద్ద ఓటు వేసే వారిని గుర్తించాం



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 60 శాతానికి పైగా దివ్యాంగులకు ఇంటివద్దే ఓటు హక్కు కల్పించే బాధ్యత చేపట్టాం. ఇప్పటికే అలాంటి వారిని ఆర్‌ఓల పర్యవేక్షణలో బీఎల్‌ఓలు గుర్తించారు. ఆ జాబితాను ఉన్నతాధికారులకు సమర్పించాం. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఒకటికి రెండుసార్లు అధ్యయనం చేసి, అర్హులను మాత్రమే ఎంపిక చేయిస్తున్నాం. షెడ్యూల్ తేదీకి ముందే 12ఏ, 12బీ ఫారం ద్వారా ఓట్లను సేకరిస్తాం. బ్యాలెట్ లేదా ఈవీఎం ద్వారా ఓటు వేసేలా ప్రణాళికలు సిద్ధం చేశాం.

– రాణీసుస్మిత, ఆర్డీఓ, కళ్యాణదుర్గం

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ: వజ్రకరూర్ మండలం కొనకొండ్లలోని ఎమ్మెల్సీ స్వగృహంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సోమవారం అందించారు. కడదరబెంచి గ్రామానికి చెందిన కొండారెడ్డికి రూ. 65 వేలు, ఉరవకొండకు చెందిన మన్నెల రామాంజనేయులుకే రూ.1.80 లక్షలు చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగానికి పెద్దపీట వేశారన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25లక్షలకు పెంచారన్నారు.ఆరోగ్యశ్రీ వర్తించని రోగాలతో బాధపడుతూ చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రమణ, మాజీ ఎంపీటీసీ విజయ్‌కుమార్, తిప్పారెడ్డి, కాకర్ల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలం

కంబదూరు: కంబదూరు సెబ్ పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 13 ద్విచక్ర వాహనాలను సెబ్ అసిస్టెంట్ సూపరింటెంట్ మంగు శ్రీరామ్ ఆధ్వర్యంలో సోమవారం వేలం వేశారు. ఈ వేలం ద్వారా రూ.1,16,200 ఆదాయం వచ్చినట్లు సెబ్ సీఐ టక్కి బాషా, ఎస్ఐ వెంకటరత్నం తెలిపారు.

అర్హులైన సామాన్యులకు భూ హక్కులు

- కార్యక్రమంలో విప్ కాపు, సమన్వయకర్త మెట్టు



భూహక్కు పత్రాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు

రాయదుర్గం: అసైన్డ్ భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న సామాన్యులందరికీ ఆ భూమిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తి యాజమాన్య హక్కులు కల్పించిందని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. సోమవారం రాయదుర్గం తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అధ్యక్షతన భూమి పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా సమన్వయకర్త మెట్టు హాజరయ్యారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి 209 మంది రైతులకు 189 ఎకరాలకు పట్టాలను వారి చేతులమీదుగా అందజేశారు. విప్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ పట్టాలు ఇచ్చే విషయంలో తాను కృషి చేశానని తెలిపారు. భూములు సాగు చేసుకొని జీవనోపాధి మెరుగుపర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్ వలీబాషా, రాయదుర్గం, డీ హీరేహాళ్, బొమ్మనహాళ్, గుమ్మఘట్ట మండలాల తహసీల్దార్లు చిట్టిబాబు, ఈశ్వర్‌రెడ్డి, రామాంజనమ్మ, జీ వెంకటేశ్వర్లు, బొమ్మనహాళ్, డీహీరేహాళ్, రాయదుర్గం ఎంపీపీ భర్తలు చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.వరన్నూర్‌స్వామి, శివారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదవరెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, పార్టీ నాయకులు హంపారెడ్డి, పొరాళ్ల శివా, వెంకటరెడ్డి, పట్టణంలోని పలు వార్డుల కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, ముఖ్య నాయకులు, రెవెన్యూ అధికారులు, ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: జగనన్న పాలనలో మహిలలకు పెద్దపీట వేశారని నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 10వ సచివాలయంలో(15,16 వార్డులు) జగనన్న లేఅవుట్ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ హక్కు పత్రాలను 15వ వార్డు కౌన్సిలర్ శ్రీలక్ష్మీ, 16వ వార్డు ఇన్‌చార్జ్ గంగాధర్ యాదవ్‌తో కలిసి మెట్టు గోవిదంరెడ్డి పంపిణీ చేశారు. మాజీ కౌన్సిలర్ రఘురాం పాల్గొన్నారు.

దగా, మోసాలే చంద్రబాబు వాగ్దానాలు

రాయదుర్గంటౌన్: టీడీపీ అధినేత చంద్రబాబువి దగా, మోసాలే వాగ్దానాలు అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి విమర్శించారు. సోమవారం పట్టణంలోని 32వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు కౌన్సిలర్ కొంతం దేవరాజు, పార్టీ శ్రేణులతో కలిసి 'ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్, వరికూటి హంపారెడ్డి, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, శారదాదేవి, పైతోట సంజీవప్ప, ఐనాపురం మంజునాథ, వార్డు ఇన్‌చార్జ్‌లు చుంచుల నాగప్ప, దివాకర్, గోరంట్ల సత్యనారాయణ, బషీర్ అహ్మద్, గోనబావి నిజాముద్దీన్, గంగాధర్ యాదవ్, రామాంజనేయులు, పైతోట రఘు, పలువురి రాము, కొలిమినంద్, స్టోర్ డీలర్లు రామకృష్ణ, దస్తగిరి, హయాత్‌బాష, రఫీక్, సత్తి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



అప్పిలేపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమన్వయకర్త,ఎంపీ తలారి రంగయ్య



జానంపల్లిలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరుతున్న టీడీపీ నాయకులు

కుందుర్పి: సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఎంపీ, నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య కోరారు. సోమవారం మండలంలోని అప్పిలేపల్లి, కుందుర్పి,నిజవల్లి గ్రామ పంచాయతీల్లో ఎంపీ ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. ఇంటింటా తిరిగి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు.

తాగునీరు,రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత: తనను సమన్వయకర్తగా నియమించగానే అనతికాలంలోనే నియోజక అభివృద్ధికి రూ.310 కోట్ల మేర నిధులు విడుదలకు కృషి చేసినట్లు ఎంపీ రంగయ్య తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్య, రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో రూ.12 లక్షలతో మహిళలకు మరుగుదొడ్ల నిర్మాణం, వివిధ గ్రామాల్లో బోరుబావుల తవ్వకాలకు నిధులు వెచ్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి , ఎంపీపీ నాగరాజు, వైస్ ఎంపీపీలు భీమిరెడ్డి, శ్రీలక్ష్మీ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, సింగిల్ విండో అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, బిక్కి హరి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లింగప్ప, మాజీ సర్పంచ్ తిప్పేస్వామి, పుజారి భీమప్ప, దొణస్వామి, రామూర్తి, మండలపల్లి భీమప్ప, రాజగోపాల్, శివారెడ్డి, ఎంపీటీసీ గంగమ్మ, సర్పంచులు అతావుల్లా, గంగాధర, జగన్, బొమ్మయ్య, ప్రభాకర్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక : అప్పిలేపల్లిలో పంచాయతీ పరిధిలోని టీడీపీ నాయకులు ఎంపీ రంగయ్య సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అప్పిలేపల్లి వైఎస్సార్ సీపీ నాయకులు ఎంపీ తదితరుల ఆధ్వర్యంలో జానంపల్లికి చెందిన టీడీపీ నాయకులు సోల గిరియప్ప, బోయ హనుమంతరాయుడు, అప్పిలేపల్లికి చెందిన వైశ్య చలం, ఓంకార్, శ్రీరాములు, రామాంజనేయులు, నాగరాజు కుటుంబాలు పార్టీలో చేరాయి.

రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయండి

కళ్యాణదుర్గం: పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య ఆదేశించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, టౌన్ ప్లానింగ్, పోలీసు, రెవెన్యూ, ఆర్అండ్‌బీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డు డబుల్ లేన్ నుంచి ఫోర్ లేన్ నిర్మాణ పనులు అసంపూర్తిగా చేశారని అధికారులపై ఎంపీ మండిపడ్డారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, వెంటనే మార్కింగ్ వేయాలన్నారు. రోడ్డు విస్తరణ జరిగితే వాహనదారులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం ఉండదని గుర్తు చేశారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, కమిషనర్ నర్సిరెడ్డి, పట్టణ సీఐ హరినాథ్, కౌన్సిలర్లు లక్ష్మన్న, అర్చన, హేమావతి, కోఆప్షన్ సభ్యులు అఫ్జల్, సురేష్, నాయకులు సుధీర్, దొణస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, మారుతి, రామిరెడ్డి, రాజు, ఉమేష్‌రెడ్డి, పాల్గొన్నారు.

నేడు ఎంపీ రంగయ్య పర్యటన

కళ్యాణదుర్గం: ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య మంగళవారం పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు సోమవారం పార్టీ కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదలైంది. ఉదయం 10 గంటలకు స్థానిక పార్టీ కార్యాలయం (సరోజా కాంపౌండ్)లో కళ్యాణదుర్గం రూరల్ మండల పరిధిలోని బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశం ఉంటుంది. మధ్యాహ్నం 3 గంటలకు కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో సమావేశం జరుగుతుంది.

మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి

- 'ఇంటింటికీ మన విశ్వన్న' లో మాజీ ఎమ్మెల్యే విశ్వ



నింబగల్లులో ప్రచారానికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తూ, సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి ప్రజలను కోరారు. ఇంటింటికీ మన విశ్వన్న కార్యక్రమంలో భాగంగా నింబగల్లులో సోమవారం విస్తృత ప్రచారం చేశారు. మాజీ ఎమ్మెల్యే విశ్వ ఎస్సీ కాలనీలో ప్రచార రథం ఎక్కి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు పెట్టే ప్రలోభాలకు ఎవరూ లొంగి, మోసపోవద్దన్నారు. జగన్ మరోసారి సీఎం అయితే మన బతుకులు మారుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ సుశీలమ్మ, చందాచంద్రమ్మ, నిర్మలా, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, నింబగల్లు గ్రామ సర్పంచ్ సునీత, ఎంపీటీసీ ఈశ్వర్, నాయకులు రమేష్, చిదంబరి, కె. ఓబుళేసు, హనుమప్ప, చౌడప్ప,శివరాజు, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, పార్టీ నాయకులు మూస్టూరు సుంకన్న, ఓబన్న, ఏసీ ఎర్రిస్వామి, తేజోనాథ్, అశోక్, ఉలిగన్న, నెరిమెట్ల యోగేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయండి



మహిళా విభాగం సమావేశంలో మాట్లాడుతున్న విశ్వ

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మహిళలకు అన్ని సంక్షేమ పథకాల్లో పెద్దపీట వేశారని, రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ మహిళా విభాగం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. కూడేరు మహిళా విభాగం నేత మేరీ నిర్మలమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈఐదేళ్ల ప్రభుత్వ పాలనలో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, రూ.2.50 కోట్ల సొమ్ము వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేశారన్నారు. 32 లక్షల మంది మహిళల పేరిట ఇంటి స్థలాలు అందించారన్నారు. చంద్రబాబు డ్వాక్రా రుణమాఫీ హామీని నమ్మి మహిళలు మోసపోయారన్నారు. చంద్రబాబు చెల్లించాల్సిన డబ్బు కూడా ఏడాదికి రూ.6.50 కోటి ప్రకారం ఐదేళ్లల్లో 25 వేల కోట్లు మహిళా సంఘాలకు రుణమాఫీ సొమ్ము చెల్లించారన్నారు. మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, ఎంపీపీలు కరణం పుష్పావతి, రమావత్ దేవిబాయి, సర్పంచులు లలితమ్మ, మోనాలీసా, పార్వతి, రోజా, సుబ్బలక్ష్మి, వసంత, జ్యోతి, నిర్మలా బాయి, ఓబుళమ్మ, సుంకమ్మ పాల్గొన్నారు.

కేసీలోకి దూసుకెళ్లిన బొలెరో వాహనం

- 20 మందికి తప్పిన ప్రాణాపాయం



కేసీలో పడిన బోలెరో వాహనం

జూపాడుబంగ్లా: కేసీ కాలువలో బొలెరో వాహనం సోమవారం పడిపోయింది. అయితే ఈ ప్రమాదంలో 20 మంది త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. వివరాలు.. ఇటీవల ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం గుర్రంపాడుకు చెందిన భక్తులు బొలెరో వాహనంలో శ్రీశైలానికి వెళ్లారు. స్వామిని దర్శించుకొని తిరుగు ప్రయాణంలో జూపాడుబంగ్లా వద్ద కేసీ కాలువలో స్నానం చేసేందుకు వాహనాన్ని నిలిపారు. వాహనాన్ని డ్రైవర్ డౌన్‌లో ఉంచి, హ్యాండ్ బ్రేక్ వేయకపోవడంతో ఒక్కసారిగా కేసీలోకి దూసుకెళ్లి పల్టీకొట్టింది. పాదయాత్రతో శ్రీశైలానికి వెళ్తున్న శివమాలధారులు ప్రమాద ఘటనను గమనించి, కాలువలో పడి ఆర్తనాదాలు చేస్తున్న వారిని ఒడ్డుకు చేర్చారు. కాగా ఎవరికీ ఎలాంటి ప్రాణహాని కలగకపోవడంతో భక్తులు ఊపిరిపీల్చుకున్నారు.

సంక్షిప్త సమాచారం

పోలింగ్ బూత్ పరిశీలన

శెట్టూరు: మండలంలోని కరిడిపల్లి గ్రామంలోని పోలింగ్ బూత్ తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ నరసింహమూర్తి పరిశీలించారు. సోమవారం పోలింగ్ బూత్ నంబర్ 123లలో మౌలిక సదుపాయలు, ఇతర సౌకర్యాలు, డోర్లు, విండోలు అన్నీ సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ రఘురామరావు, వీఆర్ఓ తిప్పేస్వామి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని ఏపీ ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నాగరాజు సోమవారం ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 31లోపు www.cse.ap gov.in సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్‌పై అపరాధ రుసుం

రాయదుర్గం రూరల్: అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని రూ.10వేల అపరాధ రుసుం విధించినట్లు అర్బన్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం మండలంలోని కేటీఎస్ డిగ్రీ కళాశాల వద్ద వాహనాలు తనిఖీ చేశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

వజ్రకరూరు: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉరవకొండ డివిజన్ మలేరియా నివారణ అధికారి కోదండరామిరెడ్డి అన్నారు. సోమవారం కొనకొండ్ల గ్రామంలో సర్పంచు నంచర్ల ఇందిరమ్మ, గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రావుతో కలిసి మలేరియా నివారణ అధికారి గ్రామంలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ఇళ్ల ముందు మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం పైనా వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు పద్మావతి, బాబావలి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

బెళుగుప్ప: గంగవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బెళుగుప్ప తండాకు చెందిన నాగరాజు నాయక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలిం చారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడు మల్లేష్ మృతి

విడపనకల్లు:మండలంలోని గడేకల్లులో వైఎస్సార్ సీపీ నాయకులు కురుబ మల్లేష్ (64) మృతి చెందాడు. మల్లేష్ కుటుంబానికి ఎంపీపీ కరణం పుష్పావతి, వైఎస్సార్‌సీపీ నేత కరణం భీంరెడ్డి భరోసా ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సర్పంచు ఉమాశంకర్, ఎంపీటీసీలు ఓబుళేసు, నాయకులు హంపయ్య, ప్రసాద్, భీమలింగ, వడ్డే గిరి, రామాంజనేయులు, రామలింగ ,తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



రాయదుర్గం పట్టణంలోని గౌడ లేబెట్ వద్ద పార్టీలోకి చేరుతున్న 80 కుటుంబాలు

రాయదుర్గం: నియోజకవర్గంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీ వలసలు ప్రారంభమయ్యాయి. సోమవారం పట్టణంలోని 32వ వార్డులో శాంతినగర్ ఏరియా, గౌడలేబెట్ లో 80 కుటుంబాలు, డీహీరేహాళ్ మండలం మురడి నుంచి 20 కుటుంబాలు టీడీపీని వీడి మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, స్థానిక కౌన్సిలర్ కొంతెం దేవరాజు, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, మురడి ఆలయ కమిటీ చైర్మన్ పద్మనాభరెడ్డి, పార్టీ నాయకుడు మురళీమోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.టీడీపీకి చెందిన నాగభూషణ, అర్జున్, కే దేవ, సధానంద, ఎస్.మల్లి, బీ హనుమంతప్ప, మంజునాథ, మల్లికార్జున, హుసేన్, కాసుల నాగేంద్రప్ప, షంషీర్ వలీ, సురేష్, శంఖర్, పాండురంగతోపాటు, వారి అనుచరులు మురడి నుంచి గొల్ల నాగరాజు, శంకరప్ప, గొల్ల కిష్టప్ప, గొల్ల పంపాపతి, గొల్ల రామ్మూర్తి, గొల్ల ముద్దప్ప, గొల్ల బడప్ప, గొల్ల కరినాగకు మెట్టు గోవిందరెడ్డి పార్టీ కండువాలు వేసి, ఆహ్వానించారు. కార్యక్రమంలో చేనేత, జౌళి జిల్లా అధ్యక్షుడు నాగప్ప, కౌన్సిలర్ పొరాళ్ల గోవిందరాజులు, నాయకుడు పొరాళ్ల శివ, మురడి వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్‌లో సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో బొమ్మనహాళ్, కొలగానహళ్లికి చెందిన 80 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి మెట్టు గోవిందరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బొమ్మనహాళ్‌కు చెందిన వడ్డే హనుమంతు, వడ్డే రాముడు, వడ్డే నాగరాజు, కృష్ణ, సుంకన్న, అంజనేయ, సుంకిరెడ్డి, శివన్న, సుంకన్న, వడ్డే డోణి, సూరిలో తదితరులు, కొలగానహళ్లికి చెందిన రెవన్న, రాజశేఖర్, ఆనంద్, వన్నూరప్ప, హనుమంతు, తిప్పేస్వామి, పాతప్ప, గిరిరాజు, వన్నూరు, రామాంజి, ఉలిగన్న, వీరేష్, చంద్ర, ప్రభన్న, ఉలిగన్న, యల్లప్ప, ఉమేష్, రాజన్న, శివ, వంద్రప్ప, అశోక్, తిప్పన్న, శంకర్, సత్యన్న, లక్ష్మన్న, పీరప్పతో రెండు గ్రామాల నుంచి 80 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామంజనేయులు, సీనియర్ నాయకులు ఎంసీహెచ్ రాజ్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, పయ్యావుల సత్యన్న, కందేపల్లి రమేష్, ఫొటో బసవరాజు, ఆంజనేయులు, డాక్టర్ బసప్ప, కొత్తూరు తిమ్మప్ప, అనంతరాజు, కోటేశ్వరరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, వన్నూరుస్వామి, మోహన్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

విధుల్లోకి చేరిన వీహెచ్‌ఏలు

కూడేరు: రైతు భరోసా కేంద్రాల్లో ఖాళీ ఉన్న పశు సంవర్ధకశాఖ విలేజ్ అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ (వీఏహెచ్ఏ) పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. సోమవారం మండల పరిధిలో ఏడు ఆర్బీకేలకు వీఏహెచ్‌ఏలు నియమించింది. వీఏహెచ్‌ఏలు ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ నాగభూషణ రెడ్డిని కలిసి జాయినింగ్ లెటర్లను అందజేశారు. అందులో కరుట్లపల్లి ఆర్బీకేకి ఎర్రిస్వామి, చోళసముద్రానికి సుబ్బరాయుడు, ఉదిరిపికొండకు రాఘవ, పి.నారాయణపురానికి సర్దార్ బాషా, ఇప్పేరుకు రఘు వర్ధన్, మరుట్లకు యశోద ఉన్నారు.